



రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:37 గురువారం
సహర్ | 4:46 శుక్రవారం

దొడ్డి కొమురయ్య జయంతి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విజయపురిలో గల కొమురయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దయాల మల్లారెడ్డి, మొగుళ్ల నడిపి పోచాలు, ఐలయ్య, రాజం, రాజలింగం, మల్లయ్య ఉన్నారు.



సాగుకు లేదు.. తాగేందుకే..

- ఈనెల 2వ తేదీతో ఎస్సారెస్పీ కింద పంటలకు నీటి విడుదల పూర్తి
- ప్రస్తుతం ఎస్సారెస్పీలో 12.716 టీఎంసీల నీరు మాత్రమే
- వేసవిలో తాగునీటి అవసరాలకు నిల్వ
- చివరి దశలో యాసంగి పంటలు
- మరో తడికి నీరు ఇవ్వాలని రైతుల వేడుకోలు
- సాధ్యం కాదంటున్న అధికారులు

జగిత్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన శ్రీరాంసాగర్ కింద సాగు అవసరాలకు నీటి విడుదల ప్రక్రియ ముగిసింది. మిగిలిన నీటిని తాగునీటి అవసరాలకు నీటిని పక్కన బె ట్టారు. ఆయకట్టుకు నీటి విడుదల ప్రణాళిక ముగిసినప్పటికీ కాకతీయ కాలువ నీటి ఆధారంగా సాగవుతున్న వరి పంటలు మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో కోతకు రాలేదు. కనీసం మరో వారం రోజుల పాటు మరో తడి నీరందిస్తే పంటలు చేతికందుతాయని ఆయకట్టు రైతులు అంటున్నారు. కానీ చుక్క నీటిని కూడా వదిలే పరిస్థితి లేదని అధికారులు చెబుతు న్నారు. చివరికి నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

● తాగునీటికి ప్రాధాన్యం...

ప్రాజెక్టులో ప్రస్తుతం 12.716 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కానీ అందులో 5 టీఎంసీల డెడ్ స్టోరేజీ, 5 టీఎంసీలు తాగునీటి అవసరాలకు పోతుంది. ఆవిరి రూపంలో 2 టీఎంసీల నీరు పోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో 12 టీఎంసీల నీరు కచ్చితంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు భావిస్తున్నారు. దీంతో కాకతీయ కాలువ ద్వారా మరో తడి ఇచ్చే అవకాశం లేదని ప్రాజెక్టు అధికారులు చెబుతు న్నారు. నీటి సరఫరా లేకపోతే పంటలు ఎండిపోవడం ఖాయమని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● గత యేడాది డిసెంబరు 16 నుంచి నీటి విడుదల...

గత యేడాది డిసెంబరు 16వ తేదీ నుంచి ప్రాజెక్టు నీటి విడుదలను చేపట్టారు. వారబందీ ప్రకారం వారం రోజులు 3,500 క్యూసెక్కులు, ఎనిమిది రోజులు 7,500 క్యూసెక్కుల నీటిని వదిలారు. యాసంగి సీజన్‌కు సంబంధించి నీటి విడుదల ప్రారంభమైన సమయంలో ప్రాజెక్టులో 78 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 12.716 టీఎంసీలకు పడిపోయింది. ప్రాజెక్టు నుంచి యాసంగి సీజన్ పంటల సాగుకు, మిషన్ భగీరథ అవసరాలకుగాను గత యేడాది డిసెంబరులో 8.087 టీఎంసీలు, ఈ యేడాది జనవరిలో 22.398 టీఎంసీలు, ఫ్రిబ వరిలో 19.383 టీఎంసీలు, మార్చిలో 20.765 టీఎంసీలు, ఏప్రిల్‌లో ఇప్పటివరకు 1.703 టీఎంసీల నీటిని వదిలారు. ఇందులో మిషన్ భగీరథ తాగునీటి అవసరాలకు డిసెంబరులో 0.407 టీఎంసీలు, జనవరిలో 0.407 టీఎంసీలు, ఫిబ్ర వరిలో 0.437 టీఎంసీలు, మార్చిలో 0.619 టీఎంసీలు, ఏప్రిల్‌లో ఇప్పటి వరకు 0.06 టీఎంసీల నీటిని వదిలారు.

● వరద కాలువకు నీటి విడుదల...

ప్రస్తుత సీజన్‌లో ఎల్లంపల్లి నుంచి వరద కాలువలోకి నీటిని ఎత్తిపోయనందున ఎస్సారెస్పీ నీటినే వరద కాలువలోకి వదలడం, స్టేజ్-2 ఆయకట్టుకు కొంత నీటిని తరలించడంతో ప్రస్తుతం డ్యామ్‌లో నీటి నిల్వలు అడుగంటాయి. మరో వైపు ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు తగ్గడంతో పంటలకు నీరు అందడం కష్టంగా మారుతోంది. యాసంగి సీజన్‌లో వరద కా లువకు శ్రీరాంసాగర్ నీటిని అధికారులు విడుదల చేశారు. గతేడాది డిసెంబరులో 0.143 టీఎంసీ లు, జనవరిలో 5.949 టీఎం సీలు, ఫిబ్రవరిలో 2.53 టీఎంసీల నీటిని విడుదల చేశారు. మార్చి, ఏప్రిల్ మాసాల్లో వరద కాలువకు నీటి విడుదల జరగలేదు. దీంతో వరద కాలువ ప్రాంతంలో వరి పొలా లు, నువ్వు తదితర పం టలు, మామిడి తోటల కు నీటి తడులు సరిగా అందక రైతులు ఇక్కట్ల పాల య్యారు. ప్రస్తు తం మరో తడికి నీరు అం దకపోతే కాకతీ య కాలువ పరిధి లో సైతం ఇదే మా దిరి పరిస్థితి ఏర్ప డుతుందని రైతులు వాపోతున్నారు.

జూలై దాకా తాగునీటికి బేఫికర్..

ప్రస్తుతం ఎస్సారెస్పీలో 12.716 టీఎంసీల మేర నీటి లభ్యత ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 25.969 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న ఈ నీటిని జూలై వరకు తాగునీటి అవసరా లకు వినియోగించనున్నారు. ఆగస్టు నుంచి సహజ ప్రవాహాలు మొదల య్యే వరకు ఈ నీటిని సర్దుబాటు చేయనున్నారు. మిషన్ భగీరథతో పా టు స్థానిక తాగునీటి అవసరాలకు ఈ నీటిని పక్కకు పెట్టాలన్న నిర్ణయం మేరకు నీటి నిల్వలు లభ్యతగా ఉంచారు. ఒక వేళ ఆ తదుపరి సహజ ప్రవాహాలు కరువైనా పరిస్థితిని ఎదుర్కొనేందుకు కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ పథకాలకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో కోరుట్ల, జగిత్యాల ప్రాంతాలకు 61 క్యూసెక్కులు, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాలకు 63 క్యూ సెక్కులు, ఆర్మూర్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలకు 107 క్యూసెక్కు ల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే విధంగా వచ్చే జూలై మాసాంతం వరకు తాగునీటిని అందించడానికి అనుగుణంగా ప్రాజెక్టులో నీటి నిల్వల ను ఉంచుతున్నారు.

జిల్లాలో 3.50 లక్షల ఎకరాల సాగు..

జిల్లాలో యాసంగి సీజన్‌లో సుమారు 3.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి పంట ను సాగు చేశారు. జిల్లాలో వరి పంట 3.10 ఎకరాలు, మొక్కజొన్న 55 వేలు ఎకరాలు, ను వ్వులు 23 వేలు ఎకరాలు, పల్లి 300 ఎకరాలు, పెసర 500 ఎకరాలు, మి నుము 500 ఎకరాలు, ఆల సంద 500 ఎకరాలు, ఆవాలు 3,000 ఎకరాలు, చెరుకు 900 ఎక రాలు, ఆయిల్ పామ్ 9,000 ఎకరాల్లో సాగు అయినట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలో ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అందుతోంది. ఇబ్రహీంపట్నం మండలం నుంచి పెగడ పల్లి మండలం వరకు సుమారు 91 కిలో మీటర్ల మేర కాకతీయ కాలువ ప్రవహిస్తోంది. ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువకు విడుదల చేస్తున్న నీరు 25వ కిలో మీటరు వద్ద జగిత్యాల జిల్లాలో ప్రవహిస్తోంది. 116వ కిలో మీటరు వద్ద ముగుస్తోంది. జిల్లాలోని వివిధ గ్రామాలకు కాకతీయ కాలువకు అనుబంధంగా ఉప కాలువలను నిర్మించి నీరు సరఫరా చేశా రు. జిల్లా లో డీ-21 ఉప కాలువ నుంచి డీ-83 వరకు దాదాపుగా 62 డిస్ట్రిబ్యూటర్ కాలువలు ఉన్నాయి. ఒక్కో డిస్ట్రిబ్యూటరీకి ఆయకట్టును బట్టి ఎడమ, కుడి వైపులకు మరో 50 వరకు కాలువలు ఉంటాయి. మైనర్ కాలువల ద్వారా సాగునీరు పంట పొలాలకు అందించారు. జిల్లాలో దాదా పుగా ఎస్సారెస్పీ ద్వారా 1.70 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించారన్న అంచనా ఉంది.

మరో తడికి సాగు నీరు అందించాలి

క్యాతం దశరథ్ రెడ్డి, మామిడి రైతు, మేడిపల్లి మండలం



జిల్లాలో ప్రస్తుత యాసంగిలో సాగు చేసిన పంటలు ఇంకా సంపూర్ణంగా చేతికి అందలేదు. పంట దిగుబడులు రావడానికి సుమారు మరో వారం రోజుల సమయం పడుతోంది. మరో తడికి నీటిని అందిస్తేగానీ యాసంగి గట్టెక్కేలా కనిపించడం లేదు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సాగు నీరు అందక రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. మరో తడికి నీరు అందిం చకపోతే ఇబ్బందులు తప్పేలా లేవు.

తాగునీటి అవసరాలు ముఖ్యం : చక్రపాణి, ఈఈ, ఎస్సారెస్పీ

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని తాగు అవసరా లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నతాధికారులు సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వపై ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నాము. ఆయకట్టుకు మరో తడి నీరివ్వడం సాధ్యమయ్యే అవకాశాలు లేవు.

త్వరలో నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లు

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఈవీఎం, వీవీప్యాట్ వివరాల ప్రతులను అందిస్తున్న కలెక్టర్

జగిత్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు త్వరలోనే ఈవీఎంలు, వీవీప్యాట్‌లు పంపిస్తామని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాలులో సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ యంత్రాలు, వీవీప్యా ట్‌లను జిల్లాలోని కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల నియోజకవర్గాలకు కేటాయించి నట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గానికి 327 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, జగిత్యాలకు 317, ధర్మపురికి 336 యూనిట్లు కేటాయించామన్నారు. అదే విధంగా కోరుట్లకు 366 వీవీ ప్యాట్‌లు, జగిత్యాలకు 355, ధర్మపురికి 376 యూనిట్లు కేటాయించామన్నారు. త్వరలో ఆయా నియోజకవర్గాలకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ప్రతులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, దివాకర, ఆర్‌డీవోలు మధు సుదన్, ఆనంద్ కుమార్, సంబంధిత తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

జిల్లాలో పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: జిల్లాలో రోజు రోజుకూ ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బయటకి వచ్చేందుకు జంకుతున్నారు. రెండు, మూడు రోజులుగా జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. జిల్లాలో బుధవారం ధర్మపురిలో అత్యధికంగా 43.4 డిగ్రీలు నమోదు అయ్యింది. ఇబ్రహీంపట్నం మండలం గోధూర్‌లో42.7, భీర్‌పూర్ మండలం కొల్వాయిలో 42.4, పేగడపల్లిలో 41.9, రాయికల్ మండలం అల్లీపూర్, కోడిమ్యాల మండలం తిర్మాలాపూర్‌తో పాటు రాయికల్ మండల కేంద్రంలో 41.7 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ధర్మపురి మండలం నేరెళ్లలో 41.4, మల్లాపూర్‌లో 41.3 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జగిత్యాల క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3 : జగిత్యాల క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. బుధవారం క్లబ్ ఆవరణలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్రటరీగా పుప్పాల అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీగా కచ్చు హరీష్, ట్రెజరర్‌గా ఎలగొండ రాధా కిషన్, స్పోర్ట్స్ సెక్రటరీగా బోయిన్‌పల్లి ప్రసాద్ రావులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అలాగే ఎంసీ మెంబర్స్‌గా చేపూరి లక్ష్మణ్ గౌడ్, కడార్ల చంద్రశేఖర్, కాసారపు లక్ష్మీనారాయణ, కొక్కుల రమేష్, కూసరి అనీల్ కుమార్, కూతల రమణ, తిరుపురం సాయి క్రిష్ణ, తుమ్మనపెల్లి రఘులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, కొత్త మోహన్, దేవేందర్‌రెడ్డి, గాజుల రాజేందర్ షాలువాలతో సన్మానించారు. అనంతరం సెక్రటరీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల క్లబ్ అభివృద్ధికి పాటుపడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఉన్నారు.

రెచ్చిపోతున్న మోటర్ల దొంగలు

బీర్‌పూర్, ఏప్రిల్ 3: మండలంలో విద్యుత్ మోటర్ల దొంగలు రోజు రోజుకూ భయం లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్లు, మోటర్లు చోరీ చేసి రైతులకు చుక్కలు చూపించిన దొంగలు ఇప్పుడు దేవాలయాల వద్ద ఉన్న విద్యుత్ మోటర్లే టార్గెట్‌గా పెట్టుకొని హల్‌చల్ చేస్తున్నారు. గతంలో బీర్‌పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన బావిలోని మోటర్ చోరీ చేశారు. తాజాగా మంగళవారం రాత్రి బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలోగల శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద బోరు బావిలో దింపిన 1.5హెచ్‌పి మోటర్‌ను పైకి తీసి, మోటర్ నుంచి పైపును కట్ చేసుకొని మోటర్‌ను ఎత్తుకెళ్లారు. తరచుగా చోరీలు జరగడంతో మండల ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలో శాంతీస్థూపం సమీపంలో రెండు నెలల క్రితం ఓ కిరాణం షాపు చుట్టూ అమర్చిన జాలీలు కట్టర్‌తో కత్తిరించి చోరీకి పాల్పడ్డారు. వారి ఆచూకి ఇప్పటి వరకు కూడా తెలియక పోవడంపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జగిత్యాల నుంచి భద్రాచలం పాదయాత్ర

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3 : జిల్లా కేంద్రానికి చెందిన పలువురు హనుమాన్ మాల దీక్ష పరులు మహా పాద యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కేంద్రంలోని పురాణి పేటలో ఉన్న హనుమాన్ ఆలయంలో బుధవారం అంజన్న దీక్షా పరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాహా పాదయాత్రలో భాగంగా జగిత్యాల నుంచి భద్రాచలం వరకు స్వాములు చేపట్టారు. దీక్షా పరులకు విశ్వ హిందు పరిషత్ నాయకుడు వేముల సంతోష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శ్రీరాముని దీవెనలతో మాహా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జై శ్రీరాం..జై హనుమాన్ అంటూ దీక్షా పరులు పాదయాత్రను ప్రారంభించగా మహిళలు, భక్తులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు రాజగోపాల చారి, విజయ్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి నీలిమ



జిల్లా ప్రధాన న్యాయాధికారితో కళాజాత బృందం సభ్యులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: చట్టాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయా ధికారి నీలిమ అన్నారు. పోలీస్ కళా బృందం సభ్యులు బుధవారం జిల్లా ప్రధాన న్యాయాధికారితో పాటు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఉన్న చట్టాల గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహ సదస్సులు నిర్వహించాలన్నారు, ముఖ్యంగా పోక్సో యాక్ట్, గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్థాలపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా బృందం సభ్యులు ఉన్నారు.

జగిత్యాలలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి

● గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం

● ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3 :జగిత్యాలలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో బుధవారం బీడీ టేకేదార్ల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని అండగా నిలిచి పార్లమెంట్‌లో గళం వినిపించేలా ఎంపీగా గెలిపించాలని కోరారు. బీడీ పరిశ్రమ కార్మికులకు ఉపాధి చూపుతోందని, ఒక వేయి బీడీలు తయారికిగాను రూ. 300 వేతనం అందేలా చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులందరికి పింఛన్లు వచ్చేలా కృషి చేయడంతో పాటు బీడీ పరిశ్రమలను కాపాడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇళ్లు లేని బీడీ కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు అందించడంతో పాటు జగిత్యాలలో ఈపీఎఫ్ కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేక మంది ఉపాధి కోసం గల్ఫ్ ప్రాంతాలకు వలస వెళ్లారని వారి సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయించి అండగా ఉంటామన్నారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మంత్రివర్గంలో జీవన్‌రెడ్డి లేని లోటు కనబడుతుందని అందుకే ప్రశ్నించే గొంతును ఎంపీగా లక్షకు పైగా మెజార్టీతో గెలిపించాలన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ పనిచేసే నాయకుడు జీవన్‌రెడ్డి అని ఆయనను పార్లమెంట్‌కు పంపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం పలువురు బీడీ టేకేదార్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీడీ టేకేదార్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల వెంకట్, జిల్లా అధ్యక్షుడు మాల్లారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు గిరి నాగభూషణం, దేశాయ్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, క్లబ్ సెక్రటరీ పుప్పాల అశోక్ కుమార్, ఎంపీపీ మహేష్, మాజీ జడ్పీటీసీ మాధవి, నాయకులు సతీష్ రాజ్, దుర్గయ్య, ముక్రం, మోయిజోద్దీన్ ఉన్నారు.

అవార్డులు అందుకున్న కృష్ణవేణి విద్యార్థులు



అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు

రాయికల్, ఏప్రిల్ 3: పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు నేషనల్ లెవల్‌లో మార్చి 24న నిర్వహించిన ఒలంపియాడ్ ఎక్స్‌ప్లోరా పోటీ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ హరిహర కళాభవన్‌లో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరాం, డాక్టర్ కిషోర్‌నాథ్ చేతుల మీదుగా మిడిదొడ్డి ప్రణయశ్రీ, కె.వైసిక, ఖలీషా, కె.శ్రీకృతి, జె.రుగ్వేద్, అగస్త్య, ఆర్పిన్‌లు అవార్డులు అందుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, డైరెక్టర్ తిరుపతి రావు అభినందించారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3 :ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా జిల్లా కేంద్రంలో చలివేంద్రాల ఏర్పాటు ఆవశ్యకత ఉందని కోరుతూ బుధవారం 35 వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మున్సిపల్ కమిషనర్‌కు ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జయశ్రీ మాట్లాడుతూ మున్సిపల్ పక్షాన పట్టణంలోని అన్ని ప్రధాన చౌరస్తాలతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాయికల్, ఏప్రిల్ 3: మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. స్థాపిత విగ్రహాల శాల ప్రవేశం, గర్తన్యాసం, యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన ప్రాణ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ హోమం, జీవ కళాన్యాస హోమం, నేత్రోన్మీలనము, బలిహ రణం, క్షేత్రపాలక బలి, పూర్ణాహుతి, శాంతి కల్యాణం, ఋత్విక్ సన్మానం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ముదిరాజ్ పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు మందుల నాగరాజు, బక్కన్న పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు



మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు

రాయికల్, ఏప్రిల్ 3: గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, రాయికల్ మండల ప్రత్యేకాధికారి సంపత్‌రావు అధికారులకు సూచించారు. రాయికల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేసి వసతులు కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, కూలీలకు వసతులు కల్పించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం అల్లీపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. రోజుకు రూ.300 కూలీ వచ్చేలా పనులు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, ఏఈ వెంకట ప్రసాద్, ఏపీవో దివ్య తదితరులు పాల్గొన్నారు. కాగా అల్లీపూర్ గ్రామంలోని ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకె ట్లు పంపిణీ చేశారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50,4.00,4.10,7.15,7.35,10.40,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,6.50,7.15,10.20,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజిగిరి 9.55,1.20,4.05,7.45,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

ఎస్2 - వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట | అశ్విని ఎ/సి - తొర్రూర్ | వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్ | శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | భువనేశ్వరి ఎ/సి - ఐజ | రంగ 70ఎంఎం - వనపర్తి
వేణు - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - గజ్వేల్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | పరమేశ్వరి - కొత్తగూడెం
PVN సినిమా - నల్గొండ | బృందావన్ 70 - ఆర్మూర్ | భవాని 70 - కొత్తకోట | వెంకటరమణ - జడ్చర్ల
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి | మ్యాక్స్‌ఆశోక - గోదావరిఖని

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.20pm

ఎస్2 - వరంగల్	పివిఆర్ - ఆర్మూరు	ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
తిరుమల 70 - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీరామ 70ఎంఎం - జగిత్యాల
నటరాజ్ - నిజామాబాద్	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	అలంకార్ 70ఎంఎం - సూర్యాపేట
గీతా - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	విష్ణురాం సినిమాస్ - కోదాడ
వేణు - నిజామాబాద్	దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | శాస్త్రి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
బికాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముషీరాబాద్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజిగిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎస్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సుధా - శాలిబండ 7.55pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
పివిఆర్ - ముషీరాబాద్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజిగిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
PVR బికాస్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ముషీరాబాద్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్			

MYTHRI MOVIE DISTRIBUTORS LLP మరియు మీ అభిమాన థియేటర్లలో

లక్షా 2 వేల నగదు పట్టివేత



శాతవాహన యూనివర్సిటీ వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్3: కరీంనగర్ శివారులోని విద్యానగర్ ప్రాంతం శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద పోలీసుల తనిఖీలలో లక్షా 2 వేల 400 రూపాయల నగదు పట్టుబడింది. ఎన్నికల నియామవళి అమలులో భాగంగా బుధవారం రాత్రి రెండో టౌణా సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నగదు పట్టుబడింది. రేకుర్తిలోని విజయపురి కాలనీకి చెందిన కొండ మనోహర్ అనే వ్యక్తి వ్యాపారంలో భాగంగా స్థానికంగా కిరాణం షాపుల స్టాకు విక్రయానికి సంబంధించి ఆయా షాపుల యజమానుల నుంచి డబ్బులు తీసుకుని వెళ్తుండగా పోలీసులకు పట్టుబడింది. ఈ నగదుకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించనందున లక్షా 2వేల 400 రూపాయల నగదును సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి స్వాధీనం చేయనున్నట్లు సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుల అరెస్ట్

ధర్మపురి, ఏప్రిల్ 3: ధర్మపురి మండలంలోని రాయపట్నం భారత్ పెట్రోల్ బంక్ వద్ద మహిళ మెడలో నుంచి చైన్ స్నాచింగ్ పాల్పడిన కేసులో సిలిగిరి సందీప్ (24), ముంజ రాజేందర్ (19), పోతు అక్షయ్‌కుమార్ (24), మాదస్తు అలేఖ్య (31) అనే నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం రాత్రి సీఐ రాంనర్సింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలు వెల్లడించారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన నిందితులు ముఠాగా ఏర్పడి జల్సాలకు అలవాటు పడ్డారు. గత నెల 29న రాయపట్నం గ్రామంలో మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించారు. అక్కడి నుంచి తమ బైక్ పైన వెళ్లి చోరీ చేసిన బంగారాన్ని గత నెల 30న భీంగల్ గ్రామంలో విక్రయించేందుకు ప్రయత్నించారు. నిందితులు సిలిగిరి సందీప్, ముంజ రాజేందర్ కలిసి పోతు అక్షయ్‌కుమార్ అతని భార్య మాదస్తు అలేఖ్య సహాయంతో దొంగిలించిన పుస్తెల తాడును మంచిర్యాలలో విక్రయించేందుకు బయల్దేరారు. రాయపట్నం వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనాలపైన ఉన్న నలుగురు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. దీంతో నిందితులను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు మోటార్ బైక్‌లు, 23 గ్రాముల పుస్తెల తాడు, మూడు సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవటంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.

వరదకాలువలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

మల్యాల, ఏప్రిల్ 3: అనార్యోగంతో బాధపడుచున్న ఓ మహిళ వరద కాలువలో దూకి ఆత్మహత్యయత్నం చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మేడిపల్లి మండలం కొండాపూర్‌కు చెందిన బొల్లె లక్ష్మి అనే మహిళ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం మల్యాల క్రాస్ రోడ్డు నుంచి మల్యాల వచ్చే మార్గంలో గల వరదకాలువలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు గమనించి 100కు సమాచారం అందించారు. దీంతో బ్లూకోల్ట్ పోలీసులు ప్రసాద్, నర్సింగరావు అక్కడకు చేరుకొని మహిళను సురక్షితంగా బయటకు తీశారు. నీళ్ల తక్కువ ఉండడంతో ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ మేరకు పోలీసులు ఆమే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

దివ్యాంగులు, వయో వృద్ధుల కోసం చేయూత వాహనం

గణేష్‌నగర్, ఏప్రిల్ 3: ఆపదలో ఉన్న వికలాంగులు, వయోవృద్ధులను ఆదుకునేందుకు ఉమ్మడి జిల్లాకు చేయూత వాహనం మంజూరైందని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులను ఆదుకునేందుకు ఈ వాహనాన్ని వారికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆపదలో సహాయం అవసరమైన వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబరుకు, దివ్యాంగులు 155326 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. ఫోన్ కాల్ స్వీకరించిన ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి అవసరాన్ని బట్టి చేయూత వాహనం ద్వారా వయోవృద్ధులు, దివ్యాంగుల వద్దకు చేరుకుంటారని తెలిపారు. వారికి అవసరమైన సహాయం అందిస్తారన్నారు. వారి పరిస్థితిని బట్టి చేయూత వాహనంలో వారిని ఆస్పత్రికి, కుటుంబ సభ్యుల వద్దకు తరలిస్తారని తెలిపారు. టోల్ ఫ్రీ నంబరు సేవలు, చేయూత సేవలను ఆపదలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు.

దేశానికి ఆదర్శంగా కేడీసీసీ బ్యాంకు

● టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 3: సమష్టి కృషితోనే కేడీసీసీ బ్యాంకు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని టెస్కాబ్, కేడీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. సహకార రంగంలో తెలంగాణ సహకార వ్యవస్థ దేశానికే రోల్‌మోడల్ అని అందులోనూ మన జిల్లా బ్యాంకు అన్ని రంగాల్లో కూడా ఆదర్శంగా ఉందన్నారు. ఇది పాలకవర్గం, ఉద్యోగులు, సభ్యుల సమష్టి సహకారంతోనే సాధ్యమైందని టెస్కాబ్, కేడీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేడీసీసీబీ 100.10 కోట్ల రూపాయల లాభాలను గడించడంతో పాటు రుణాల వసూళ్లు, డిపాజిట్ల సేకరణలోనూ అగ్రగామిగా నిలువడంతో పాలకవర్గం, అధికారులు, ఉద్యోగులందరినీ అభినందించారు. బుధవారం కరీంనగర్‌లోని కేడీసీసీబీ సమావేశ మందిరంలో జిల్లాలోని కేడీసీసీబీ పాలకవర్గం, మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, కార్యదర్శులు, ఇతర ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న కేడీసీసీ బ్యాంకును 2011 నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామన్నారు. ఇక అప్పటి నుంచి లాభాల్లోనే ఉండడంతో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సహకార సంఘాలు, బ్యాంకుల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి మనం అమలు చేస్తున్న డిజిటల్, గవర్నింగ్, సుపరిపాలన వంటి సేవలను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. గంభీరావుపేట సొసైటీ, కేడీసీసీబీతోనే తనకు ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. పంట రుణాల మంజూరులో జిల్లాలో ఎస్‌బీఐ, యూబీఐ తర్వాత మూడో బ్యాంకు కేడీసీసీబీయేనని అన్నారు. దేశంలోనే 28శాతం పంట రుణాలు



బ్యాంకు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

ఇస్తున్నది మనమేనని, మరెక్కడ కూడా 12శాతానికి మించి పంట రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. సన్న, చిన్నకారు రైతులే మన వద్ద రుణాలు తీసుకుంటారని, వారి పట్ల కఠినంగా వ్యవహరించకుండా వాణిజ్య, ఇతర రుణాలపై దృష్టిపెట్టాలని సూచించారు. బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు టీంవర్క్ బాగా ఉందని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి బ్యాంకులో నిర్ణయాలు తీసుకుంటూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో సీఈవో సత్యనారాయణరావు, వైస్ చైర్మన్ రమేశ్, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ డైరెక్టర్ వుచ్చిడి మోహన్‌రెడ్డి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హన్మంతరావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య



శైలజ(ఫైల్)

తంగళ్లపల్లి, ఏప్రిల్ 3: ఆర్థిక ఇబ్బందులకు తోడు, తన పెళ్లి కుటుంబ సభ్యులకు భారమవుతుందని మనస్తాపం చెందిన యువతి అత్తరి శైలజ (19) ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన అత్తరి లక్ష్మి కూతురు శైలజ ఇంటర్మీడియట్ వరకు చదివి మధ్యలోనే ఆపేసింది. పది సంవత్సరాల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తల్లి లక్ష్మి కూలి పనిచేస్తూ పిల్లలను పోషిస్తోంది. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం శైలజకు నిశ్చితార్థం జరిగింది. పెళ్లి దగ్గర పడుతుండడం ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబం ఉండడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.7,650 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఏప్రిల్ 3: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,650 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 52మంది రైతులు 694క్వింటాళ్ల విడి పత్తి, నలుగురు రైతులు ఏడు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. కనిష్ఠ ధర రూ.6,300 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

ఇరాక్ నుంచి స్వగ్రామం చేరిన మృతదేహం



వెంకటేశం (ఫైల్)

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3: ఉపాధి కోసం ఇరాక్ వెళ్లగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఒగులాపూర్ గ్రామానికి చెందిన బైరి వెంకటేశం (40) మృతదేహం బుధవారం స్వగ్రామానికి చేరింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామంలో సరైన ఉపాధి లేకపోవడంతో వెంకటేశం ఎనిమిది సంవత్సరాల క్రితం ఇరాక్ వెళ్లాడు. గత సంవత్సరం డిసెంబరు నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశం మృతి చెందాడు. మృతదేహాన్ని తెప్పించాలని కుటుంబీకులు ప్రయత్నం చేయడంతో మూడు నెలలకు స్వగ్రామం చేరింది. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబీకులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నకిలీ వీసా కేసులో కేరళ ఏజెంట్ అరెస్ట్

మెట్‌పల్లి, ఏప్రిల్ 3: మెట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని పలువురికి గల్ఫ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసి నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేసిన కేరళ రాష్ట్రానికి చెందిన ఏజెంట్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలు జిల్లాలకు చెందిన గల్ఫ్ బాధితులను దుబాయికి పంపిస్తామని ఐదుగు రు ఏజెంట్లుగా ఏర్పడ్డారు. వీరిలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన అల్లా రమేష్ అనే వ్యక్తి జిల్లాకు చెందిన 40 మంది గల్ఫ్ బాధితులను దుబాయికి పంపిస్తానని నమ్మబలికాడు. ఏజెంట్ జనవరిలో ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 26,500ల చొప్పున మొత్తం సుమారు రూ. 10లక్ష లను వసూలు చేసి నకిలీ విసాలు అందజేశాడు. వారు దుబాయి పోదామని ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లగా అక్కడి అధికారులు పరిశీలించి ఇవి నకిలీ వీసాలని పంపించేశారు. దీంతో వారు మోసపోయామని గుర్తించి మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 48, 51, 52, 67 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి ఏ1గా ఉన్న అల్లా రమేష్‌ను ఫిబ్రవరిలో అదుపులోకి తీసుకొని విచారించగా ఇందులో మొత్తం ఐదుగురు ఉన్నట్లు తెలుపగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఏ2గా ఉన్న కేరళ రాష్ట్రానికి చెందిన మహ్మద్ హసీఫ్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు.



వివరాలు తెలుపుతున్న సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి

హత్య కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 3: వరకట్న హత్య కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ ఎన్ ప్రేమలత బుధవారం తీర్పు ఇచ్చారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన రేవతి అలియాస్ శిరీషకు 2017లో కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కంటే నరేష్ అనే వ్యక్తితో వివాహమైంది. పెళ్లి సమయంలో రూ. 10.50 లక్షలతో పాటు 11 తులాల బంగారం, ఇతర లాంఛనాలు ఇచ్చి పెళ్లి చేశారని ఎస్పీ తెలిపారు. ఏడాదిలో కూతురు జన్మించింది. తర్వాత అదనపుకట్నం, రెండు తులాల బంగారం, గొర్రెలు, ఒక ప్లాట్ ఇవ్వాలని వేధింపులు గురి చేశారని తెలిపారు. వేధింపులకు భరించలేక 19 మార్చి 2021న శిరీష ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి ఆమె భర్త నరేష్, అత్త, మామ, ఆడబిడ్డను రిమాండ్‌కు తరలించారు. అప్పటి డీఎస్పీ చంద్రకాంత్ కోర్టులో చార్జిషీట్ వేయగా కోర్టు కానిస్టేబుల్ మోహన్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ నరేందర్, లతీఫ్‌లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పిపి నర్సింగరావు కేసు వాదించారని తెలిపారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితుడైన కంటె నరేష్‌కు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 30 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

● 210 గ్రాముల గంజాయి పట్టివేత ● ద్విచక్ర వాహనం స్వాధీనం

కోరుట్ల, ఏప్రిల్ 3: నిజామాబాద్ నుంచి కోరుట్లకు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ సురేష్‌బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో వివరాలను ఎస్ఐలు కిరణ్‌కుమార్, శ్వేతలతో కలిసి వివరాలను వెల్లడించారు. కోరుట్ల పట్టణంలోని హాజీపుర ప్రాంతానికి చెందిన మహ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి టీఎస్ 02 ఈడీ 0698 నంబర్ గల ద్విచక్ర వాహనంపై నిజామాబాదు నుంచి కోరుట్లకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని వెటర్నరీ కళాశాల వద్ద మంగళవారం రాత్రి ఎస్ఐ శ్వేత వాహనాలు తనిఖీ చేస్తుండంగా మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వస్తున్న మహ్మద్ షబ్బీర్ నడిపిస్తున్న ద్విచక్ర వాహనంను తనిఖీ చేయగా వాహనంలో 210 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా మహ్మద్ షబ్బీర్ నిత్యం నిజామాబాదు నుంచి కోరుట్లకు గంజాయి తరలించి పట్టణంలో విక్రయించేవాడని తెలిపారు.



నిందితుడిని అరెస్టు చూపుతున్న పోలీసులు

మహ్మద్ షబ్బీర్‌తో పాటు అతని వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్ల తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ శ్వేత సిబ్బందిని అభినందించారు.

వివాహిత అనుమానాస్పద మృతి



సుధారాణి(ఫైల్)

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: వారిద్దరిది ప్రేమ పెళ్లి... వీరికి ఓ బాబు పుట్టాడు. బాబు పుట్టి వెంట్రుకల కార్యం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమయ్యారు. శుభకార్యానికి ఒక రోజు ముందే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన రంజిత్ ధర్మపురి మండలం తిమ్మాపూర్‌కు చెందిన సుధారాణిని ప్రేమించి 2020లో కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరు కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ సమీపంలో నివాసం ఉంటున్నారు. వీరికి హర్షవర్ధన్ అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కుమారుడి పుట్టివెంట్రుకల శుభకార్యాన్ని నిర్వహించేందుకు గురువారం ముహుర్తం నిర్ణయించుకున్నారు. అయితే బుధవారం ఉదయం సుధారాణి(26) అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. సుధారాణి భర్త రంజిత్ పథకం ప్రకారం వేధింపులకు గురిచేసి హత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ మృతురాలి తల్లి వసంత పోలీసులకు ఫిర్యాదు చేసింది. జగిత్యాల డీఎస్పీతో పాటు సీఐ, ఎస్సైలు రంగంలోకి దిగి పూర్తి వివరాలు సేకరించారు. సుధారాణి మృతదేహాన్ని పరిశీలించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బైండోవర్ నిబంధనల ఉల్లంఘన : రూ. లక్ష జరిమానా

కోనరావుపేట, ఏప్రిల్ 3: బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి ఆదిరెడ్డి గతంలో రాత్రిపూట ఇసుక అక్రమ రవాణా చేస్తూ కోనరావుపేట పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. లక్ష రూపాయల పూచికత్తు మీద వదిలిపెట్టారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మూలవాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ కోనరావుపేట ఎస్సై ఆంజనేయులుకు ఇటీవల పట్టుబడగా కేసు నమోదు చేశారు. బుధవారం లక్ష రూపాయలను ట్రెజరీలో జమచేయడం జరిగిందని అన్నారు. బైండోవర్ నిబంధనలను ఎవరూ ఉల్లంఘించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భక్తుల ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు

భగత్‌నగర్, ఏప్రిల్ 3: శ్రీరామనవమిని పురస్కరించుకుని భక్తుల ఇంటికే భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు అందించే కార్యక్రమానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. బుధవారం కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్ సుచరిత ఆధ్వర్యంలో తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న జరగబోయే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కల్యాణ తలంబ్రాలను టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా అందిస్తామన్నారు. 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 151 రూపాయలు చెల్లించి కల్యాణ తలంబ్రాలను బుక్ చేసుకోవాలన్నారు. ఆర్టీసీ వెబ్‌సైట్‌తో పాటు, అన్ని కార్గో బుకింగ్ కౌంటర్లలో, మార్కెటింగ్ ఏజెంట్ల వద్ద కూడా బుకింగ్ సదుపాయం ఉందన్నారు. మరిన్ని వివరాలకు కరీంనగర్ జిల్లా లాజిస్టిక్స్ మేనేజర్ ఎస్ సదాశివ్ సెల్ నెంబర్ 8125459004 సంప్రదించాలన్నారు. తలంబ్రాలు బుక్ చేసుకొనుటకు రీజినల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ రాజు 9154298581, కరీంనగర్ 9154298561, జగిత్యాల 9985222739, మెట్‌పల్లి 9154298574, హుజూరాబాద్ 9573851108,గోదావరిఖని 9154298554, కోరుట్ల 9963961503,సిరిసిల్ల 9154298576, హుస్నాబాద్ 9951 819588 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

హోటళ్లు, బేకరీ, మెస్‌లపై విజిలెన్స్ దాడులు

● శాంపిళ్ల సేకరణ, జరిమానా

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 3 : కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి, విక్రయాలు జరుపుతున్నారనే ఫిర్యాదులపై కరీంనగర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసు అధికారులు బుధవారం కరీంనగర్‌లోని పలు హోటళ్లు, బేకరీలు, మెస్, రెస్టారెంట్‌లపై దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కరీంనగర్ పలు హోటళ్లలో తణిఖీలు చేశారు. విజిలెన్స్ పోలీసులతో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ శానిటేషన్ అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా కిచెన్‌లలో ఆహార పదార్థాలను తనిఖీ చేసి, శాంపిళ్లను సేకరించారు. ఈ శాంపిళ్లను హైదరాబాద్ నాచారంలోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్(ఎఫ్ఎస్ఎల్)కు పంపించి, పరీక్షల నివేదిక వచ్చిన అనంతరం చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ శ్రీనివాసరావు, కరీంనగర్ ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సుజాతలు మాట్లాడుతూ కల్తీ ఆహారపదార్థాలు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్‌లో పలు హోటళ్లు, రెస్టారెంట్, మెస్‌లలో వంట గదులను శుభ్రంగా ఉంచడం లేదని, ఆహార పదార్థాల నిలువచేయటం, నాణ్యతపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు నాణ్యతమైన, కల్తీలేని ఆహారపదార్థాలు విక్రయించాలని, నిబంధనలు అతిక్రమించితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు



హోటల్‌లో తనిఖీ చేస్తున్న విజిలెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు

కొనసాగుతాయన్నారు. ఇప్పటికే తీసుకున్న శాంపిళ్ల రిపోర్ట్ వచ్చిన తరువాత కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామన్నారు. మైసూర్ బేకరీలో కిచెన్ అపరిశుభ్రంగా ఉందని తనిఖీలలో వెల్లడి కావటంతో మున్సిపల్ శానిటరీ అధికారులు మైసూర్ బేకరీ యజమానికి 2 వేల జరిమానా విధించారు. కిచెన్ శుభ్రంగా లేకుంటే కేసు నమోదు చేయటంతో పాటు, బేకరీని సీజ్ చేయనున్నట్లు యజమానికి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు వరుణ్, అనిల్, ప్రసద్, తహసీల్దార్ దినేష్ పాల్గొన్నారు.

పోలీసుల కస్టడీలో ప్రజాప్రతినిధుల భర్తలు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 3: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుని భూమి ఆక్రమణకు పాల్పడిన చింతకుంట మాజీ సర్పంచ్, కొత్తపల్లి జెడ్పీటీసీ భర్త పిట్టల రవీందర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. అలాగే నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి, ఒకే భూమిని పలువురికి విక్రయించి, ముందుగా కొనుగోలు చేసిన విక్రయదారులను మోసం చేసిన విషయంలో 7వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్‌ను పోలీసులు కస్టడీకి తీసుకుని విచా రిస్తున్నారు. భూకబ్జాల కేసుల్లో మార్చి 26న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుల్లో మరింత లోతుగా విచారించి, సమాచారాన్ని రాబట్టేందుకు పోలీసులు కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయగా ఈ మేరకు పిట్టల రవీందర్‌ను 48 గంటల కస్టడీకి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు కోర్టు అనుమతించింది. అలాగే ఆకుల ప్రకాష్‌ను కూడా బుధవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో కరీంనగర్ రూరల్ సీఐ ఎ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఇద్దరిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణలో భాగంగా పిట్టల రవీందర్, ఆకుల ప్రకాశ్‌ల ఇళ్లల్లో బుధవారం సోదాలు జరిపారు. ఈ సోదాల్లో కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.



ఆకుల ప్రకాష్‌ను కస్టడీకి తీసుకున్న పోలీసులు



పిట్టల రవీందర్‌ను కస్టడికి తీసుకున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3: మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన రాచకొండ అశోక్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్ ఇల్లంతకుంటకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా పండలాపూర్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీనితో గాయపడిన అశోక్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 3: మండలంలోని తారుపెల్లి గ్రామంలో బాసిరి మోహన్, అతడి సమీప బంధువైన శ్రీనివాస్‌ను వ్యక్తిగత కక్షలతో అదే గ్రామానికి చెందిన బాసిరి అంజయ్య, బాసిరి సంపత్, బాసిరి సురేష్‌లు వారి ఇంటికి వెళ్లి కొట్టి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. గాయాలపాలైన మోహన్, శ్రీనివాస్‌ను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించి బాధితుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు బాసిరి అంజయ్య, బాసిరి సంపత్, బాసిరి సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ సెల్ డీఎస్పీ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సైబర్ సెల్ డీఎస్పీ రంగారెడ్డి

మెట్‌పల్లి, ఏప్రిల్, 3 : ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలపై ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెల్ డీఎస్పీ రంగ రెడ్డి, మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. సైబర్ నేరాలు, భద్రత పై ప్రతీ నెల మొదటి బుధవారం సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవిలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు, మోసాల గురించి సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంతో అవగాహన కల్పించి చైతన్య పరచడమే లక్ష్యంగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువగా వాడుతున్న సమయంలో తల్లిదండ్రులు గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలియని వారికి తెలిసిన వారు సూచనలు చేయాలని, సైబర్ నేరాల నియంత్రణలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంటకు ట్యాంకర్‌తో నీటి సరఫరా



వరి పంటకు ట్యాంకర్‌తో నీరు పోస్తున్న శంకర్

కథలాపూర్, ఏప్రిల్ 3: మండల కేంద్రానికి చెందిన సిర శంకర్ అనే రైతు మూడెకరాల్లో వరి పంట సాగు చేసుకుంటున్నాడు. ఆ పొలం వద్ద ఉన్న బోరు నుంచి అనూహ్యంగా నీరు రావడం నిలిచిపోయింది. మరి కొద్ది రోజులు నీరు పడితే పంట చేతికొచ్చే దశలో ఉండగా సదరు రైతుకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. దీంతో చేసేదేమి లేని రైతు విధి లేక ట్యాంకర్‌ను అద్దెకు తెచ్చుకుని ఇదిగో ఇలా పంటను కాపాడుకునేందుకు నీళ్ల పడుతున్నాడు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ట్యాంకర్‌ను పెట్టి దూరం నుంచి నీటిని తెచ్చుకుని పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. భూగర్భ జలాలు అడుగంటి ఈ దుస్థితి రైతులకు దాపురించింది.

ఐఐటీ అవార్డులకు మాస్ట్రో విద్యార్థులు ఎంపిక



బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్

కథలాపూర్, ఏప్రిల్ 3: ఐఐటి ఫౌండేషన్ నిర్వహించిన ఈ అభ్యాస్ పరీక్షల్లో మండల కేంద్రంలోని మాస్ట్రో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి అవార్డులకు ఎంపికయ్యారు. కే సాట్ విభాగంలో ముత్యాల మిధున్, తునికి జస్వంత్, కారంగుల స్మరణ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు, బీవీవీఎస్ విభాగంలో పల్లికొండ రోహిత్, ఏలేటి పార్వతి, కాల్వ శ్రీనిధి రెండో ర్యాంకులు సాధించినట్టు కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

చర్చి నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

నోటీసులు జారీ చేసిన అధికారులు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 3 : మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో అక్రమంగా చేపట్టిన చర్చి నిర్మాణ పనులను నిలిపివేయాలని గ్రామస్థులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. బుధవారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం సమీపంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న చర్చి పనులను నిలిపివేయాలని ప్రత్యేక అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయం సమీపంలో చర్చి నిర్మాణం చేపట్టడంతో మత పరమైన సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారులను కోరామన్నారు. చర్చి నిర్మాణానికి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఎంపీడీవో, కార్యదర్శి శ్రీనివాస్‌లు తెలిపినట్లు పేర్కొన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టితే చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని ఎంపీడీవో వారికి సూచించారు. చర్చి నిర్మాణ పనులను నిలిపివేయాలని ఎంపీడీవో ఆదేశాల మేరకు వారికి నోటీసులు జారీ చేసినట్లు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు



మల్లాపూర్‌లో ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

మల్లాపూర్, ఏప్రిల్ 3 : ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు మేరకు నిబంధనలు పాటించాలని డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం మల్లాపూర్‌లోని ప్రధాన కూడలి నుంచి సీఐఎస్ఎఫ్ సిబ్బంది, ప్రత్యేక బృందంతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌ను డీఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణలో ఓటు హక్కును వినియోగించుకోవడానికే ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించామన్నారు. మెట్‌పల్లి సీఐ నవీన్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

మేడిపల్లి, ఏప్రిల్ 3: ఫర్టిలైజర్ డీలర్ షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి బి. వాణీ అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన ఫర్టిలైజర్ డీలర్లకు, అగ్రోస్ రైతుల సేవా కేంద్రాలకు, పాక్స్ వారికి అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు యూరియాను చేరవేస్తుందని డీలర్లు రైతులకు కాకుండా భూమిలేని వ్యక్తులకు యూరియాను ఇవ్వవద్దని సూచించారు. మేడిపల్లి, వల్లంపెల్లి, సహకార సంఘాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏవో త్రివేదిక, ఏఈవో వంశీ, సురేందర్‌నాయక్, సీ ఆవేలు, డీలర్స్ అఖిల్, నగేష్, లక్ష్మినారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మధు, నగేష్, రాజేందర్, రాకేష్ పాల్గొన్నారు.

మట్టి అక్రమ డంప్‌లపై అధికారుల దాడులు

- 11 లారీలు, ఒక ఎక్స్‌కావేటర్ సీజ్
- అక్రమ మట్టి తరలింపుపై విప్ అడ్లూరి మండిపాటు

వెల్గటూర్, ఏప్రిల్ 3: సంవత్సరం క్రితం మండలంలోని కప్పారావుపేట గ్రామంలో అక్రమంగా చెరువు మట్టిని తోడి కిషన్‌రావుపేట గ్రామ శివారులో నిలువ ఉంచిన డంపులపై మంగళవారం రాత్రి రెవెన్యూ, పోలీస్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఊహించని సంఘటనతో వాహనాలను అక్కడే వదిలిన డ్రైవర్లు పరారయ్యారు. మట్టితో నింపిన ఒక లారీ తో పాటు ఖాళీగా ఉన్న పది లారీలు, ఒక ప్రొక్లేన్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. 11 లారీలలో అక్రమంగా నిలువ ఉంచిన చెరువు మట్టిని తరలించే ప్రయత్నం చేస్తుండగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ సంఘటనతో డ్రైవర్లు పారిపోగా పట్టు బడిన లారీలతో పాటు ప్రొక్లేన్‌ను పట్టుకొని సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహశీల్దార్ శేఖర్, ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

అక్రమ వ్యాపారులపై చట్టపర చర్యలు తప్పవు

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

అక్రమ వ్యాపారం చేసే వారు ఎంత పెద్ద వారైనా చట్టపర చర్యలు తప్పవని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కప్పారావుపేటలో అక్రమ మట్టి తరలింపుపై విప్ అడ్లూరి మండిపడ్డారు. మట్టి, ఇసుక, కంకర విషయంలో స్థానిక ప్రజల



మట్టిని అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డ వాహనాలు

అవసరాల మేరకు అనుమతి ఇవ్వాలని, విచ్చలవిడిగా అనుమతులు ఇస్తే సహించేది లేదని సంబంధిత అధికారులను హెచ్చరించారు. అక్రమంగా అనుమతులకు మించి చెరువులోని నల్ల మట్టిని తోడి ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడిచి అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై మండిపడ్డారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సాగిన అక్రమాలు, అరాచకాలు కాంగ్రెస్ పాలనలో సాగవని హెచ్చరించారు. అక్రమార్కులు ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వెల్గటూర్, జగదేవ్‌పేట శివారులో నిర్వహిస్తున్న కంకర క్వారీలు ఎన్ని నిర్వహిస్తున్నారు? ఎన్నింటికి అనుమతులు ఉన్నాయి? ఎన్ని క్వారీల వారు రాయల్టీ కడుతున్నారు? ఎంత కంకర తీశారు అనే విషయాలు తనకు అందించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కాళేశ్వరం లింక్-2లో భాగంగా నిర్మిస్తున్న పంప్ హౌజ్ నిర్మాణంలో భాగంగా మెఘా కంపెనీ వారు ఎంత బండను బ్లాస్ట్ చేశారు? బ్లాస్ట్ చేసిన బండ ఏం చేశారు? ఎవరికి అమ్మారు? అమ్మే అధికారం ఎవరు ఇచ్చారు ? అనే విషయాలపై చీఫ్ విజిలెన్స్ అధికారికి రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో, వెల్గటూర్ మండలంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపడతామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

● సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు

కప్పారావుపేట చెరువులో పూడిక నల్లమట్టిని తీసి కిషన్‌రావుపేట గ్రామ శివారులో అక్రమంగా నిలువ ఉంచిన డంపులపై పక్కా సమాచారం మేరకు మంగళవారం రాత్రి దాడి నిర్వహించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సంవత్సరం క్రితం కిషన్‌రావుపేట శివారులో అక్రమంగా నిలువ ఉంచిన మట్టిని జేసీబీ సహాయంతో 11 లారీలలో తరలించే ప్రయత్నం చేస్తుండగా పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మట్టిని నిలువ ఉంచిన స్థలం యజమాని కొలకాని తిరుపతితో పాటు, మట్టిని నిలు వ చేసిన ఆర్. రవీందర్, మట్టిని తరలిస్తున్న గౌరిరెడ్డిపేటకు చెందిన పద్మావతి ఇటుక కంపెనీ యజమాని వెంకటేశ్వర్‌రావులపై తహసీల్దార్ శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

భగీరథ లీకేజీల సమస్యలను పరిష్కరించాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, ఏప్రిల్, 3 : వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా భగీరథ లీకేజీల సమస్యలను త్వరగా పరిష్కరించాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశించారు. గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 24వ వార్డును సందర్శించారు. వార్డుల్లోని రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం పనులు, మంచి నీటి సరఫరా పరిశీలించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయల మార్కెట్‌ను పరిశీలించి దుర్వాసన వెదజల్లడంతో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేసి వ్యాపారస్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. పట్టణంలో నేలకొన్న మంచి నీటి, పారిశుధ్యం పనులపై ఉన్నత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని మిషన్ భగీరథ సరఫరాలో పైప్ లైన్‌ల లీఖేజీల పనులను త్వరగా పూర్తి చేసి, వేసవిలో నీటి సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దెబ్బ తిన్న మురికి కాలువ పనులను త్వరగా చేపట్టి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను సూచించారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించాలని, అధికారులు



మెట్‌పల్లిలోని 24వ వార్డులో పర్యటిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

ప్రజల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఈయన వెంట కౌన్సిలర్లు అం గడి పురుషోత్తం, బంగారుకాళ్ల కిషోర్, టీఆర్ఎస్‌వై నియోజకవర్గం యువనేత ఓజ్జెల శ్రీనివాస్, నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, మోరపు తేజ పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా బాలె అంజయ్య

పెగడపల్లి, ఏప్రిల్ 3: తెలంగాణ అంబేద్కర్ సంఘం పెగడపల్లి మండల అధ్యక్షుడుగా బాలె అంజయ్యను బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మిరాజం అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశమై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రదీప్, ఉపాధ్యక్షుడిగా సుంకె అంజయ్య, భూంపెల్లి ఏసురత్నం, సుంకె ప్రకాశ్, కార్యదర్శిగా ఆరెల్లి నారాయణ, సహాయ కార్యదర్శిగా తడగొండ తిరుపతి, అధికార ప్రతినిధిగా శ్రీరాం అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మెన స్వామి, ఇరుగురాల లక్ష్మణ్, నల్లాల చందు, ఆత్మకూరి చందు, మోదుంపల్లి అంజయ్య, ఉప్పులేటి నరేష్, అరికట్ల సంజీవ్, ఆరెల్లి స్వామి, దీకొండ మహేందర్ పాల్గొన్నారు.

గేదెలకు గాలికుంటు టీకాలు వేయించాలి

జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్‌రావు

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 3: ప్రతీఒక్కరు తమ పాడిగేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్‌రావు అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్‌లో 465 గేదెలకు, 65 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందన్నారు. ప్రతీఒక్కరు టీకాలు వేయించి పశువులను కాపాడుకునే బాధ్యత పాడి రైతులపై ఉందన్నారు. ఎంపీడీవో రమాదేవి, సెక్రెటరీ రాజేష్, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, సబార్డినేట్‌లు రాజు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో బుధవారం జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యాధికారులకు, సిబ్బందికి దోమల ద్వారా వచ్చే వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఒక రోజు అవగాహన సదస్సు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కీటక జనిత వ్యాధుల నివారణ రాష్ట్ర టీం డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, స్టేట్ కన్సల్టెంట్ సైదులు ఆధ్వర్యంలో హాజరైన అధికారులకు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర వ్యాధుల వ్యాప్తి, నివారణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా వైద్యాధికారి శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, సమి యోద్దీన్, జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మైనారిటీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నిజామాబాదు ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

కోరుట్ల, ఏప్రిల్ 3 : మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని నిజామాబాదు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం పట్టణంలోని గడిగర్జు వద్ద ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలను రూపొందించి అందించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం మరిచి పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ప్రస్తుత ఎంపీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఎంపీగా బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపంచడానికి సహకారం అందించాలన్నారు. ఇఫ్తార్ విచ్చేసిన గోవర్ధన్‌తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ని మైనార్టీ సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మి నారాయణ, సజ్జు, నాయకులు వసీం, ప్రభు, ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌లో పాల్గొన్న గోవర్ధన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

తాళం వేసిన ఇంట్లో చోరీ

రూ. 30వేల విలువ గల అభరణాలు, నగదు అపహరణ

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 3 : మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో మిట్టమధ్యాహ్నం తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగింది. ఎస్సై చిరంజీవి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం గ్రామానికి చెందిన ఏశాల బుచ్చిరాజం అను రైతు ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లాడు. భార్య, కోడలు ఊరికి వెళ్లారు. ఇదే అదునుగా భావించి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువా తాళం తీసి అందులో ఉన్న బంగారం, వెండి ఆభరణాలతో పాటు రూ. 3వేల నగదు ఎత్తుకెళ్లారు. బుచ్చిరాజం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండగా బీరావాలోని ఆభరణాలు, నగదు మొత్తం చోరీకి గురైనట్లు గుర్తించారు.

గ్రామంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తు తెలియని నలుగురిని గుర్తించినట్లు తెలిపారు. వారిని త్వరలోనే పటుట్టుకొంటామని పోలీసులు తెలిపారు.

'ప్రజలు వేసవిలో అప్రమత్తంగా ఉండాలి'

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 3 : ఈ ఏడాది వేసవిలో అత్యంత వేడికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రజలకు సూచించారు. గురువారం జడ్పీ క్యాంపు కార్యాలయంలో అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ ఏప్రిల్ నుండి జూన్ మధ్య జిల్లా లో చాలా వరకు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని దాని దృష్ట్యా జిల్లా ప్రజలందరు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా పంచాయితీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. వివిధ వ్యాధులతో బాధపడు తున్నవారికి ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్యపరంగా సలహాలు, సూచనలు అందించాలని ఆదే శించారు. ఉపాధిపనుల దగ్గర, కొనుగోలు కేంద్రాల వద్ద నీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, సేవకులుగా పనిచేయాలన్నారు.

మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉండి పనిచేస్తుంది

నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కోరుట్ల, ఏప్రిల్ 3 : మైనార్టీలకు అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నిజామాబాదు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఐబి రోడ్డులో జిల్లా మైనార్టీ కమిటి ఉపాధ్యక్షుడు వసీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావులతో కలిసి నిజామాబాదు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలను చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నాడని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోది ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం మరిచి పని చేస్తుందని ఆరోపించారు. నిజామాబాదు పార్లమెంట్ పరిధిలో ప్రస్తుత ఎంపీ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవుళ్ల పేర్లు చెప్పి బీజేపీ ప్రజలను మరోమారు మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడారు. నిజామాబాదు ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీనీ బలపరచాలని అన్నారు. ఇఫ్తార్ విందుకు విచ్చేసిన నర్సింగరావు, జీవన్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ నాయకులను ముస్లిం సోదరులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హమీద్, ఎంబేరీ నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయినిపల్లి సత్యం రావు, నాయకులు రవీందర్ రెడ్డి, అడెపు మధు, అమరేందర్, మేకల నర్సయ్య, కొంతం రాజంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావు

సంక్షిప్త సమాచారం

కథలాపూర్ : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం బుధవారం కథలాపూర్ రాగా బీఆర్ఎస్ నేతలు శాలువాతో సన్మానించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సబ్బని గంగు ఉన్నారు.

కొడిమ్యాల: ప్రజలు వడ దెబ్బ బారిన పడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సూచిస్తున్నారు. వడ దెబ్బ లక్షణాలను వైద్యాధికారులు, సిబ్బంది తెలుపుతూ ప్రజలకు అవగాహన కలిపిస్తున్నారు.

మల్లాపూర్ : మండలంలోని వాల్గొండ గోదావరి తీరాన గల హనుమాన్ దీక్ష పీఠం వద్ద బుధవారం దీక్షపరులు ప్రత్యేక పూజలు జరిపారు.

●గ్రామాల్లో తాగు నీటి కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మంచి నీటి సమస్యలు రాకుండా సంబంధిత అధి కారులతో చర్యలు చేపట్టాలని, ప్రతి నిత్యం గ్రామాల్లో పారిశుధ్యం పనులను నిరంతరం కొనసాగించాలన్నారు.

ఎండపల్లి: మండలంలోని గుళ్లకోట గ్రామంలో గ్రామానికి చెందిన లింగంపల్లి చందు (42) అనే ప్రభుత్వ ఉద్యోగి గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు.

●మండలంలోని అంబారిపేట గ్రామంలో బుధవారం ఎంపీడీవో రవిందర్‌రెడ్డి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రాయికల్: రాయికల్ పట్టణంలోని రేషన్ షాప్‌లో ముక్క పట్టిన, తుట్టెలు గల బియ్యం రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. మంచి బియ్యం ఇవ్వండని కోరినప్పటికీ ఇవ్వడం లేదని వాపోయారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలో బుధవారం టాటా గూడ్స్ క్యారియర్(టిప్పర్)అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి మూడు విద్యుత్ స్తంభాలను విరుగ్గొట్టిన డ్రైవర్ పొలసాని విష్ణువర్ధన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్. సందీప్ తెలిపారు. స్తంభాలతో పాటు విద్యుత్ వైర్లు దెబ్బతిన్నాయని సంబంధిత శాఖ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కథలాపూర్ : మండలంలోని రాజారం తండా గ్రామంలో బుధవారం రాత్రి అక్కడి గిరిజనులు ఇద్దరు చైన్ స్నాచర్లను పట్టుకున్నారు. బిక్కిబాయి మెడలోని గొలుసు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి పారిపోతుండగా అక్కడి గిరిజన యువకులు వెంటాడి పట్టుకుని దేహశుద్ధి చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారిస్తున్నారు.

కోరుట్ల: క్రమశిక్షణకు మారుపేరు సరస్వతి శిశుమందిర్ విద్యానిలయాలని వైద్యులు దిలీప్‌రావు, అన్వేష్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన గ్రాడ్యువేసన్ డే వేడుకలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిపికేట్ల పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రిన్సిపల్ గోపి వెంకటేష్, డైరెక్టర్లు మనోజ్, చంద్రమోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని ఆర్‌టీసీ బస్సు స్టాండ్, నంది చౌరస్తా, పాత కోత్త మున్సిపల్ కార్యలయ వద్ద బుధవారం మున్సిపల్ కమీషనర్ తిరుపతి చలి వేంద్రాలను ప్రారంభించారు. ఆర్‌టీసీ డిపో మేనేజర్ విజయ మాధురి, మున్సిపల్ మేనేజర్ రాకేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మల్యాల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండలంలోని పోతారంలో ఈసీసీఈ వేడుకలు నిర్వహించారు. మూడేళ్లపై బడిన చిన్నారుల శారీరక, మేధో వికాసం, భాష నేర్చుకునే విధానం, బడికి సంసిద్ధతపై అంగన్‌వాడీ అధికారులు లబ్ధి దారులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీలు జమున, వనజ, శ్రీలత పాల్గొన్నారు

●మల్యాల కొత్తపేటలో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మతల్లి ఆలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో యజ్ఞం నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు జరిపారు. మందమర్రికి చెందిన ముస్త్యాల సంతోష్‌శర్మ, గ్రామ పురోహితులు ఉమామహేశ్వర్‌శర్మ, ప్రణీత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో నేడు విగ్రహప్రతిష్ఠాపన జరుగనున్నాయి.

●ఈ నెల 5న నిర్వహించే మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు కోరారు. మల్యాల క్రాస్‌రోడ్డు వద్ద గల జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పారపు రామస్వామి, మల్యాల దేవయ్య, గుడిసె రవి, కొత్తూరి నర్సయ్య, మునుగూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు

అధికారులకు సన్మానం

ధర్మపురి, ఏపిల్ 3: ధర్మపురి బ్రహ్మోత్సవాల కోసం సహకారం అందించిన వివిధ శాఖల అధికారులను బుధవారం ఆలయం పక్షాన ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. 13 రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో సహకారం అందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో నరేష్, ఎస్‌బీఐ మేనేజర్ దినేష్, ట్రాన్స్‌కో ఏడీఈ సిందూర్‌శర్మ, మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గంగాధర్‌లను సన్మానించారు. అలాగే ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఉత్సవ కమిటీ సభ్యులను కూడ ఈవో సత్కరించారు.